


విభారె తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 20-02-2024 సంపుటి : 06 సంచిక : 162 పేజీలు : 8 వెల : రూ 3-00

# 'అనర్హత'పై ఉత్కంఠ

## విచారణకు రాలేమని వైఎస్సార్‌సీపీ నేతల రిప్లై.. ఇక స్పీకర్‌దే నిర్ణయం!

గుంటూరు,ఫిబ్రవరి 19 : ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలకు సంబంధించిన రెబల్ ఎమ్మె ల్యే-ఎమ్మెల్సీల 'అనర్హత'పై ఉత్కంఠ కొనసాగుతోంది. అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్‌లు 'తుది' నోటీసులు అందుకున్న ఆయా సభ్యులు ఇవాళ విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే తాము విచారణకు హాజరు కాలేమని వైఎస్సార్‌సీపీ నుంచి ఫిరా యించిన నలుగురు ఎమ్మెల్యేలు బదులు పంపినట్లు తెలుస్తోంది. నోటీసుల ప్రకారం.. ఇవాళ మధ్యా హ్నం తొలుత టీడీపీ రెబల్ ఎమ్మెల్యేల విచారణ జర గాల్సి ఉంది. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ నుంచి ఫిరాయింపుల విచారణ ఉంది. అయితే.. విచారణకు హాజరుకాలేమం టూఆనంరామనా రాయణరెడ్డి బదులు పంపినట్లు తెలుస్తోంది. తమ అనర్హత పిటిషన్‌కు సంబంధించి.. పిటిషనర్ సమర్పించిన వీడియోఆధారాలు ఒరిజినల్‌అనినిరూపించాల్సిన అవస రం ఉ ందంటూ పాత పాటే పాడారు వాళ్లు. తాము మాట్లాడిన వీడియోలకు సంబంధించి ఆయా సంస్థల సర్టిఫైడ్ కాపీలు కావాలని స్పీకర్‌ను ఆనం కోరినట్లు తెలుస్తోంది.



ఈ నేపథ్యంలో తాము విచారణకు రాలేమని ఆయన బదులు పంపారు. అలాగే.. మేకపాటి, శ్రీదేవి కూడా మరింత సమయం కావాలని కోరినట్లు సమాచారం.వైఎస్సార్‌సీపీ నుంచి నెగ్గి.. టీడీపీలోకి పార్టీ ఫిరాయించారు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవీలు. అలాగే మండలిలోనూ ఎమ్మెల్సీలు సి రామచంద్రయ్య, వంశీకృష్ణలు పార్టీ ఫిరాయించారు. వైఎస్సార్‌సీపీ నుంచి ఫిరాయించిన వీళ్లపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీలో చీఫ్‌విప్ మదునూరి ప్రసాదరాజు, మండలిలో చీఫ్‌విప్ మేరిగ మురళీధర్.. అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌లకు ఫిర్యాదులు చేశారు. వీళ్లతో పాటు టీడీపీ తరపు నుంచి కూడా అనర్హత ఫిర్యాదు నమోదు అయ్యింది... ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి వివరణ తీసుకున్న తర్వాతే.. వాళ్లపై నమోదు అయిన అనర్హత పిటిషన్‌పై ఎలాంటి నిర్ణయం అయినా తీసుకోవాల్సి ఉంటుంది.

# మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 19-జిల్లాలోని 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పల్స్ పోలియో నేషనల్ ఇమ్యునైజేషన్ డే పై జిల్లాస్థాయి అధికారులతో జిల్లా టాస్కోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలోని 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 0- 5 సంవత్సరాల లోపు వున్న 2,34,382 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మూడవ తేదీ మిస్ అయిన పిల్లలకు మార్చి 4,5 తేదీలలో ఆరోగ్య సిబ్బంది బృందాలు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, మేళాలు జరిగే ప్రదేశాలలో కూడా పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటుక




బట్టీలు, కనక్షన్ ఏరియా. సిమెంట్ ఫ్యాక్టరీస్ మొదలగు ప్రదేశాలలో ఉన్న 0- 5 సంవత్సరాల పిల్లలకు మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఇమ్మునైజేషన్ అధికారిణి డా.ఎం. ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమంలో మార్చి 3వ తేదీ 1313 బూతులు ఏర్పాటు చేశామని, 4,5 వ తేదీలలో 2626 వైద్య బృందాల ద్వారా ఇంటింటికి తిరిగి మిగిలిపోయిన 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కలెక్టర్ కు నివేదించారు. ఏ ఒక్క పిల్లవాడు మిస్ కాకుండా పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించుటకు అన్ని శాఖల అధికారులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి డా.వెంకటరమణ, అధికారి డా. భవాని తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 19-నంద్యాల పట్టణంలోని రైతు నగర్ వైఎస్ నగర్లలో సోమవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి ఒక కోటి 91 లక్షల అభివృద్ధి పనులను అవార్డు కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి తూర్పునాటి సావిత్రమ్మ ఇన్చార్జి రమణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. రైతు నగరంలో వాటర్ పైప్ లైన్,సచివాల య కాంపౌండ్ వాల్, ఆర్టిసి కాలనీలో వాటర్ పైప్లైన్ నిర్మాణ పనులను ఒక కోటి17లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వైయస్ నగర్ లో 36 లక్షల వ్యయంతో ఉ ర్దూ పాఠశాల భవనాన్ని 35 లక్షలతో డ్రైన్ లను అలాగే శిల్పానగర్లో డ్రైన్లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపడుతుంటే టిడిపి






నాయకులకు కళ్ళుండి కూడా అభివృద్ధి కానరావడం లేదని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పిన రీతిగా సమాజంలో చెడు చూడకు, చెడు వినకు, చెడు మాట్లాడకు అన్న మంచి సూక్తులను టిడిపి నాయకులు పక్కన పెట్టి అందుకు వ్యతిరేకంగా అభివృద్ధిని చూడడం, అభివృద్ధి గురించి వినం, అభివృద్ధి గురించి మాట్లాడం అన్న రీతిలో వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తుందన్నారు. ప్రజలు టిడిపి వ్యవహార శైలిని గమనిస్తున్నారన్నారని, 2024 ఎన్నికల నేపథ్యంలో తాము ప్రజల వద్దకు తాము ధైర్యంగా వెళ్లి అభివృద్ధి ఏమి చేశామన్నది తెలియజేయగలమని అదే టిడిపి వారికి ఆ ధైర్యం ఉందా అంటూ ఎమ్మెల్యే ఛాలెంజ్ విసిరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి జెండా నంద్యాలలో ఎగురవేయడం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. అందుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలు పార్టీ క్యాడర్ స్టార్ క్యాంపైనర్లుగా నిలవాలని ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి. ఏఈ హిమబిందు . రైతు నగరం వైసిపి నాయకులు రామ సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, రాజు, రాజశేఖర్ రెడ్డి ,ఎన్వి కృష్ణారెడ్డి, కే కృష్ణారెడ్డి, రమేష్, శివాజీ శ్రీను ,మల్లికార్జున రెడ్డి శంకర్ రెడ్డి ,మని మోహన్ రెడ్డి, రాజశేఖర్, సతీష్ రెడ్డి,వైయస్ ఆర్ నగర్ నగర్ లో వైసీపీ నాయకులు వార్డ్ వైసీపీ నాయకులు నరసింహారావు,అంకాలయ్య, అన్వర్ భాష, వెంకటస్వామి శెట్టి, జాకీర్ హుస్సేన్, తిరుపతయ్య,రామకృష్ణారెడ్డి, గోరె మూర్తిజా,సోమశేఖర్,రెహమాన్, వార్డు వాలంటీర్స్ మరియు వార్డు సచివాలయం సిబ్బంది మరియు స్కూల్ హెడ్మాస్టర్ జమాల్ బాషా మరియు స్కూల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: టిపిసిసి ప్రెసిడెంట్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీకి వెళ్తారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులతో సమావేశం కానున్నారు. లోక్ సభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు ఖరారుతో పాటు రాష్ట్రంలో కార్పొరేషన్ పదవుల భర్తీపై రేవంత్ హైకమాండ్‌తో చర్చలు జరుపనున్నారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నుంచి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 11 మంది మంత్రులకు శాఖలు కేటాయించగా మరో ఆరుగురికి శాఖలు కేటాయింపు చర్చలు జరిపే అవకాశం ఉంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపిగా పోటీ చేసేందుకు నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. సికింద్రాబాద్, మేడ్చల్, మెదక్, కరీంనగర్ ఎంపి స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ నేతల మధ్య తీవ్రమైన పోటీ ఉ ందని ఆ పార్టీ ముఖ్య నేతలు వాపోతున్నారు.

# అభివృద్ధి చూసి టీడీపీని వీడి వైసీపీలోకి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 19-నంద్యాల పట్టణంలోని 2 వార్డు నుండి కరిముల్లా, జాకీర్, ఇసాక్, మరియు 30 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు వార్డు కౌన్సిలర్ సాధిక్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు . వీరందరిని మాజీ మంత్రి శిల్పామోహన్రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ భలోపేతానికి ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషిచేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... జగన్ మోహన్రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులైన వీరంతా వైఎస్సార్సీపీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. కరడుగట్టిన టీడీపీ కార్యకర్తలుగా పనిచేసిన వీరంతా వైసీపీలోకి రావడం శుభపరిణామం అన్నారు. పార్టీ విజయానికి తమ వంతు కృషిచేస్తామని వారు పేర్కొన్నారు.

# స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 19-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ ఎ.పద్మజ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. స్పందన సమస్యలను నాణ్యతతో పరిష్కరించడంతోపాటు ఏ ఒక్క దరఖాస్తు రీఓపెన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వీకరించిన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా గడువులోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్జీల పరిష్కారంలో నిర్లిప్తతను విడనాడి నాణ్యతతో పరిష్కారం చూపేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలతో ఎండార్స్ ఇవ్వాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 160 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# సంపాదకీయం

మంగళవారం 20-02-2024

## పెనం మీద నుంచి మళ్లీ పోయిలోకి...

సుప్రీంకోర్టు తీర్పు బీజేపీకి పెనం మీద నుంచి పోయిలో పడ్డట్టుగామారింది. ‘2017లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన దాంట్లో సీలింగ్ లేకుండాకార్పొరేట్ సంస్థల నుంచి ఎంతైనా విరాళం తీసుకోవచ్చనే బీజేపీ బిల్లు ఎంతమాత్రం సమర్ధనీయం కాదు. అసలు డోనర్స్ ఎవరో తెలియకుండా విరాళాలు వద్దని..ఓటర్లకు చెప్పాలని .. ఎలక్ట్రోరల్ బాండ్స్ ను ఎవరైనా తీసుకోవచ్చున్నదికరెక్ట్ కాదని సుప్రీంకోర్టు తెలిపింది. రాజకీయ పార్టీలకు నల్ల ధనంచేరకుండా అడ్డుకునేందుకు, పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకత కోసం ఈబాండ్లను ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే, ఇప్పుడు పూర్తి విరుద్ధంగా ఈబాండ్లు మారాయని విమర్శకులు అంటున్నారు. ఈ బాండ్ల చుట్టూ గోప్యత సంకెళ్లుఉన్నాయని వారు విమర్శిస్తున్నారు.అసలు ఈ బాండ్లు ఎవరు కొంటున్నారు?ఎవరికి వీటిని ఇస్తున్నారు? లాంటి వివరాలను ప్రజల ముందు ఉంచడం లేదు,అందుకే వీటిని రాజ్యాంగ విరుద్ధమైనవని విమర్శలు వస్తున్నాయని అసోసియేషన్ఫర్ డెమొక్రాటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) విశ్లేషించింది. అదే సమయంలో ఇక్కడపూర్తిగా గోప్యత ఉందని అనుకోవడానికి వీల్లేదు. ప్రభుత్వ బ్యాంకుల దగ్గరఅటు బాండ్లు కొంటున్నవారు, ఇటు తీసుకుంటున్న వారు.. ఇద్దరి వివరాలూఉంటున్నాయి. అంటే ప్రభుత్వం కావాలంటే ఈ వివరాలను తమకు అనుకూలంగాఉపయోగించుకోవచ్చు. లేదా విరాళాలు ఇచ్చే వారిని ప్రభావితం కూడా చేయొచ్చుఅని కొందరు విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.ఏప్రిల్ నుంచి తీసుకున్నవారందరి వివరాలు బయటపెట్టమని సూచించింది. ఇప్పుడు దీన్ని రద్దు చేయమనడంఎంత వరకూ కరెక్ట్ అనేదో తెలియదు.సుప్రీంకోర్టు నిర్ణయం వల్ల విరాళాలుఇచ్చిన వారు ఇప్పుడు బయటపడుతారు. వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగంవాటిల్లుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ రాజ్యాంగవిరుద్ధమని, దానిని రద్దు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు గురువారంప్రకటించింది.ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని గోప్యంగా ఉంచడం సమాచారహక్కును ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది.2019 ఏప్రిల్ 12 నుంచిఇప్పటి వరకూ కొనుగోలు చేసిన ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా ఎన్నికల కమిషన్‌కు అందించాలని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్డీవై చంద్రచూడ్ ఆదేశాలు జారీ చేశారు.మూడు వారాల్లోగా ఈ సమాచారం ఎన్నికలకమిషన్‌కు అందజేయాల్సి ఉంటుంది. 2024 మార్చి 13లోగా ఈ సమాచారాన్ని తమవెబ్‌సైట్‌లో ప్రచురించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీం కోర్టుకోరింది.రాజకీయ పార్టీలు ఇంకా తీసుకోని, 15 రోజులలోపు చెల్లుబాటు ఉన్నఎలక్టోరల్ బాండ్లను తిరిగి కొనుగోలుదారులకు ఇచ్చేయాలని సుప్రీంకోర్టుపేర్కొంది.రాజకీయ పార్టీలు, సంస్థలకు వచ్చిన నిధుల గురించి బహిర్గతంచేయాల్సిన అవసరం లేదంటూ చేసిన సవరణలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టురాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు వెలువరించింది. ఇది ఆర్టికల్ 19(1)(జీ)ప్రకారం ఓటర్ల సమాచార హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది.పార్టీలుతమకు అందిన విరాళాల వివరాలను అందించాల్సిన అవసరం లేకుండా ఈ స్కీమ్‌లోచేసిన చట్ట సవరణలను సవాల్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రీఫామ్స్తోపాటు కాంగ్రెస్ పార్టీ నేత జయా ఠాకూర్,కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ఇండియా(మార్క్సిస్టు), మరికొందరు వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పుచెప్పింది.సుప్రీంకోర్టు తీర్పును ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కొనియాడారు. ఈ నిర్ణయం ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేస్తుందనిప్రశాంత్ భూషణ్ అన్నారు.రైన బ్యాంకింగ్ మార్గాల రాజకీయ విరాళాల వల్లబ్లాక్ మనీ ప్రభావం ఉండదని కేంద్ర ప్రభుత్వం సమర్థించింది. అలాగే, దాతలపైరాజకీయ పార్టీలు ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా వారి వివరాలను గోప్యంగాఉంచడం కూడా అవసరమని ప్రభుత్వం వాదించింది.ప్రభుత్వ వాదనలపై రాజ్యాంగధర్మాసనం అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ‘సెలెక్టివ్ అనానిమిటీ’ఉద్దేశపూర్వకంగా వివరాలు గోప్యంగా ఉంచడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ,పార్టీలకు ఆర్థికంగా వెన్నదున్నుగా నిలిచే ప్రక్రియను చట్టబద్ధంచేస్తున్నారా అని ప్రశ్నించింది. దాతల వివరాలు తెలుసుకోవడం అధికారపార్టీకే సాధ్యమని, విపక్ష పార్టీలు అలాంటి సమాచారాన్ని పొందలేవనిధర్మాసనం పేర్కొంది.అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కల్పించలేనప్పుడు పథకంనిష్పాక్షికత, పారదర్శకత ప్రశ్నార్థకమవుతుందని ధర్మాసనంవ్యాఖ్యానించింది.అలాగే, కంపెనీలు తమ నికర లాభంలో గరిష్టంగా 7.5 శాతంమాత్రమే రాజకీయ పార్టీలకు విరాళాలుగా ఇవ్వాలనే షరతును తొలగించడంపై కూడాధర్మాసనం ప్రశ్నలు సంధించింది.రాజకీయ పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకతఅవసరమనే అంశంతో అందరూ ఏకీభవిస్తున్నారు. ఎన్నికలు నానాటికీ చాలాఖరీదైనవిగా మారుతున్నాయి. వీటికి చాలా వరకు ప్రైవేటు విరాళాలే ఆధారం.2019సార్వత్రిక ఎన్నికల ఖర్చు దాదాపు 7 బిలియన్ డాలర్లు (రూ.5,72,59కోట్లు)గా అంచనాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత అంత మొత్తంలోఎన్నికల కోసం ఖర్చు చేస్తోంది ఇక్కడే.నానాటికీ ఇక్కడ ఓటు హక్కుపొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. 2019 ఎన్నికల్లో 90 కోట్ల మంది ఓటుహక్కు కోసం రిజిస్టర్ చేసుకున్నారు.

## మహిళా సాధికారతే ధ్యేయంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు :ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి..

**- మహిళలు మహారాణులు కావాలనేదే సీఎం జగనన్న లక్ష్యమన్నారు:**

**ఎమ్మిగనూరు సమన్వయకర్త :శ్రీమతి బుట్టా రేణుక..**



విభారె న్యూస్ ఫిబ్రవరి 19 ఎమ్మిగనూరు..19వ తేదీ సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎమ్మిగనూరు మండలలో జరిగిన నవరత్నాలు అమలులో భాగంగా - 4వ విడత ఆసరా సంబరాలు నిర్వహించారు. మండలంలోని గ్రూపులకు మంజూరైన రూ. 4.17 కోట్ల మెగా చెక్కును పొదుపు మహిళలకు ఎమ్మెల్యే “ఎర్రకోట చెన్నకేశవరెడ్డి”, ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక, నియోజకవర్గ సీనియర్ నాయకుడు “ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి” అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే “ఎర్రకోట చెన్నకేశవరెడ్డి” మట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.మహిళా ఆర్థిక సాధికారత సాధించినప్పుడే కుటుంబ అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారు. పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పని చేస్తున్నారని, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థిగా శ్రీమతి బుట్టా రేణుక పోటీ చేస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. శ్రీమతి “బుట్టా రేణుక” మాట్లాడుతూ మహిళలు మహారాణులు కావాలనేదే సీఎం జగనన్న లక్ష్యమన్నారు. అక్కాచెల్లమ్మల కోసం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చరన్నారు..అనంతరం సేవా పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక, నియోజకవర్గ సీనియర్ నాయకుడు “ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి”,వారు మాట్లాడుతూ వలంటీర్లు అవినీతికి తావులేకుండా ప్రభుత్వ ఫలాలను పేదలందరికి చేరుస్తున్నారన్నారు. పల్లెల్లో సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హైల్త్ క్లీనిక్లు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన సేవాలు అందించడం సంతోషకరమన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాలకు గురయ్యారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగనన్నను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీ, కో ఆప్షన్ మెంబెర్, జెడ్పీటీసీ, మండల జేసియస్ కన్వీనర్, ఎంపీటీసీలు, సర్పంచులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు ఎమ్మిగనూరు మండల అధికారులు తహాశీల్దార్, ఎంపీడీఓ, డియర్ డిఓ పీడీ, డియర్ డిఓ,ఎపిఎం,వలెంటెర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడి..

**- పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు..**
**- నిరసన తెలియజేసిన ఏపీజేఎఫ్ జాప్ జర్నలిస్టు సంఘాల నాయకులు..**
**- సోమప్ప చౌక్ దగ్గర గంటపాటు ధర్నా..**
**- పోలీసుల జోక్యంతో విరమించుకున్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు..**





విభారె న్యూస్ ఫిబ్రవరి 19 ఎమ్మిగనూరు..ఏపీ జె ఎఫ్ జాప్ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఎం డి ఫరూక్ జర్నలిస్ట్ సంఘం జాప్ అధ్యక్షులు రజాక్ ఆధ్వర్యంలోఅనంతపురం జిల్లా రాప్తాడు ముఖ్యమంత్రి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం ఎమ్మిగనూరు ప్రధాన కూడలి సోమప్ప చౌక్ దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసినవారిని శిక్షించాలంటూ గంటపాటు ధర్నా చేయడం జరిగింది, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో పోలీసులు జోక్యం చేసుకొని ధర్నా చేస్తున్న వ్యక్తులపై జోక్యం చేసుకొని ధర్నాను విరమింప చేశారు అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పి శేషరెడ్డి, వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ ఆదోని డివిజన్ సమన్వయకర్త ఏం నర్సప్ప ,ఎమ్మిగనూరు శాశ్వత అధ్యక్షులు కే ఎం డి ఫరూక్,జాబ్ అధ్యక్షులు రజాక్,సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న లో మాట్లాడుతూ సమాజ సేవలో నాలుగోవ స్తంభం లాంటి పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన ముఖ్యమంత్రి సిద్ధం మహాసభలో చోటు చేసుకున్న సంఘటన మారిందని దీని పత్రిక ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోందని ఏపీజేఎఫ్ తాలూకా అధ్యక్షులు నాగరాజు ఘాటుగా విమర్శించారు.పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరం ప్రభుత్వాలపై ప్రభుత్వ పాలకులపై అధికార యంత్రంగా పై ఉందని అలాంటి ది ఆదివారం జరిగిన అనంతపురం జిల్లా రాప్తాడు ముఖ్యమంత్రి సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై అక్కడి వైసిపి నాయకులు కార్యకర్తలు చేసిన దాడి శోచనీయమని అన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి పాల్గొన్న ఈ మహాసభలో వేలాదిమంది చూస్తున్న ఫోటోగ్రాఫర్ దాడిని ఎవరు అడ్డుకోలేదని అన్నారు. పాత్రికేయులు ఫోటోగ్రాఫర్లు ఏ కార్యక్రమాన్నైనా కవర్ చేసి స్వేచ్ఛ ఉన్నదని అలాంటిది ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం దారుణం అన్నారు.ప్రభుత్వాలు ఏదైనా పాత్రికేయులపై ఇలాంటి దాడులు చేయడం అమానుషమన్నారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై జరిగిన దాడిని జర్నలిస్టు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఖండిస్తున్నామని అదేవిధంగా అధికారులకు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నిరసనలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎన్నికల కమిషన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని జర్నలిస్టుల ర క్షణకు తగు చర్యలు తీసుకునే విధంగా ఈసీని కొరతామని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఇకపై ఇలాంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీజేఎఫ్ నందవరం మండలం అధ్యక్షులు గుమ్మల రాజు,అబ్దుల్లా, నూర్ భాషా,ప్రజా సంఘాల నాయకులు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీఊళ్ల, ఏఐటిసి తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, బజారి,మల్లికార్జున గౌడ్, బీసీ సంఘం నాయకులు గుడికళ్ నరసన్న,ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ ,పిడిఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, పిడిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పాత్రికేయులు ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## "సంస్మరణ సభ" కు హాజరైన మన్నే సుబ్బారెడ్డి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 19 ప్యాపిలి పట్టణంలో శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నందు కీ,శే,కలచట్ల వెంకటేష్ , కీ,శే,డా రామచంద్రుడు “సంస్మరణ సభ” కార్యక్రమంలో పాల్గొన్న డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కె.యి.శ్యామ్ బాబు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ , మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర మరియు రాష్ట్ర కమిటీ నాయకులు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు,ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య , బేతంచేర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు బుగ్గన ప్రసన్న లక్ష్మి ,డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బీసీ అధికార ప్రతినిధి రాంమోహన్ యాదవ్ , ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మరియు సి.పి.ఐ నాయకులు, డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ- జనసేనా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 19 విభారె న్యూస్ :- నియోజకవర్గ కేంద్రమైన ఆళ్లగడ్డ రెవెన్యూ కార్యాలయం ఎదుట అనంతపురం జిల్లా రాప్తాడు లో ఈ నెల 18వ తేదీన ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు కర్ణం శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు ముల్లా నిజాముద్దీన్, కోశాధికారి నాగరాజు, పలువురు పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా డిప్యూటీ తహసిల్దార్ రాజీవ్ రెడ్డికి వినతి పత్రం సమర్పించి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరులకు భద్రత కల్పించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మోహన్ రెడ్డి, అక్షింతల శ్రీనివాసులు, ఖాసీంవలి , ప్యాపిలి ప్రసాద్, డిడి 8 భాష, పల్లె వెలుగు శ్రీధర్, రుద్రవరం భాష, హుస్సేన్ బాషా, మహమ్మద్ హుస్సేన్,భాస్కర్,సుధాకర్ రెడ్డి, ఎర్రగుంట్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్, అబద్దాలు కవల పిల్లలు

కడప, మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలలో 99 శాతం నెరవేర్చానని ముఖ్యమంత్రి జగన్ చెప్పడం పచ్చి అబద్దమని కాంగ్రెస్ నేత తులసి రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్, అబద్ధాలు కవల పిల్లలు. ప్రతి రైతు కుటుంబానికి ప్రతి ఏటా పెట్టుబడి సాయం కింద రూ. 12.500లు ఇస్తానని మేనిఫెస్టోలో పేర్కొని అందులో రూ.5 వేలు కోత. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ అయింది. పీజీ విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన అమలు కావడం లేదని అన్నారు. పేదలకు 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి,25 వేల ఇళు కూడా నిర్మించ లేదు. జలయజ్ఞం కింద ఒక ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలలో ఒకటి కూడా నెరవేరలేదు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని మహిళలకు ఇచ్చిన హామీ అమలు కాలేదు. కరేంట్ చార్జీలు పెంచమని చెప్పి ఎనిమిది సార్లు పెంచారు. పొరుగు రాష్ట్రాల కంటే పెట్రోల్ డీజల్ ధరలు తగ్గిస్తామని చెప్పి పెంచారు. 2019 ఎన్నికల అఫడవిట్ ప్రకారం దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో అత్యంత ధనవంతుడు జగన్.. నాటికి ఆయన ఆస్థివిలువ రూ. 510 కోట్లు. అయినా పేదవాడినని చెప్పుకోవడం విడ్డూరం. ఇకనైనా పచ్చి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని అన్నారు.

## కొత్త నాటకానికి తెర తీసిన మంత్రి జోగి రమేష్

**టీడీపీ నేత బోడె ప్రసాద్**

పెనమలూరు,ఎన్నికల సమయంలో టీడ్కో ఇండ్ల పంపిణీ అంటూ జోగి రమేష్ కొత్త నాటకానికి తెరదీస్తున్నాడని పెనమలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ధ్వజమెత్తారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలో గల టిడ్కో ఇండ్ల దగ్గర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నగర పంచాయతీ మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షులు జంపాన గురునాధరావు ఉయ్యూరు రూరల్ అధ్యక్షుడు వెనిగండ్ల కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో 70 శాతం పూర్తయిన టిట్కో ఇండ్లను పూర్తి చేయలేని అసమర్థకు మంత్రి అంటూ నినదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. తెలుగుదేశం హయాంలో పేదవాడి సొంత ఇంటి కల నిజం చేసే లక్ష్యంతో అన్ని సౌకర్యాలతో కూడిన టిట్కో ఇండ్లు 70% వరకు పూర్తి చేశామని తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ ఈ ఇండ్లను పూర్తిగా విస్మరించి పాడు పెట్టిందని, ఐదు సంవత్సరాలు మొద్దు నిద్రపోయిన ప్రభుత్వం ఇప్పుడు మరలా ప్లాట్లు కేటాయిస్తామంటూ కొత్త నాటకానికి తెర తీసింది అన్నారు. పెనమలూరు సమన్వయకర్తగా వచ్చిన జోగి రమేష్ గృహనిర్మాణశాఖ మంత్రిగా ఉండి ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలోని టిడ్కో ఇండ్లను పూర్తి చేయలేకపోయాడని, ఇటువంటి అసమర్థ మంత్రి మాటలను పెనమలూరు ప్రజలు విశ్వసించరని అన్నారు. ఆసరా పేరుతో సభలు నిర్వహించి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని బోడె ప్రసాద్ విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో సుందరీకరించి అన్ని హంగులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# విలేఖరి పై దాడి అమానుషం

**వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ విలేఖరి (ఫోటోగ్రాఫర్ ) కృష్ణ పై దాడిని ఖండించిన - ఎపి యు డబ్ల్యూ జె**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 19 –నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఎపి యుడబ్ల్యూ జే నాయకులు శ్రీనివాస్ సెంటర్ యందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీగారికి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ అనంతపురం రాప్తాడులో జరిగిన వైసీపీ సిద్ధం సభలో కవరేజ్ కు వెళ్లిన ఏ బి యన్ విలేఖరి (ఫోటోగ్రాఫర్) కృష్ణ పై కొంతమంది వైసీపీ కార్యకర్తలు అమానుషంగా దాడి చేయడం దారుణం ఈ దాడి పత్రికా స్వేచ్ఛను కాల రాస్తుందని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని విలేకరిపై అమానుషంగా దాడి చేయడం చాలా దారుణం ప్రభుత్వానికి మరియు ప్రజలకి ఒక వారధి వలె ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేసే విలేకరులపై ఇలాంటి దాడులు చాలా దారుణం రాను రాను రాష్ట్రంలో విలేకరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల జర్నలిస్టులపై ( ఎలక్ట్రానిక్, పత్రికా మీడియా మిత్రులపై ) దౌర్జన్యాలు, దాడులు జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వాటిని సమర్థిస్తుందని మండిపడ్డారు. వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కుడా ఒక ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా సంస్థలు పెట్టుకొనే 2019 ఎన్నికలలో ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మిత్రులు ఎంతో కష్టపడే కదా వైసీపీ పార్టీని గెలిపించినది ఆ విషయం వైసీపీ నాయకులు మర్చిపోయినట్టు ఉన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ ల నాయకులకు మరియు కార్యకర్తలు పెద్ద పెద్ద ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా యాజమాన్యాలపై ఏమైనా ఇబ్బందులు, అభ్యంతరాలు అంటే ఆ ఆ ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా అధినేతలపై చూపించుకోవాలి లేకపోతే అలాంటి ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవ లే తప్ప ఎవరి మీదనో ఉన్న కోపాన్ని, ద్వేషాన్ని రేక్కడితే కానీ డొక్కాడని వారిపై పొట్టకూటి కోసం, కుటుంబ పోషణ కోసం ఎంతో కొంత జీతం తీసుకుని మీడియా తరఫున సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్న విలేకరులపై దాడి చేయడం చాలా అమానుషం కావున విలేకరులపై ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీసు అధికారులు విలేకరులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఉపాధ్యక్షులు ఖండే శ్యాంసుంధర్ లాల్. జిల్లా అధ్యక్షులు చలం బాబు. సూర్య మదు. జనార్దన్ రెడ్డి. ఉస్మాన్ భాష. అనుముల శ్రీనివాసులు. రాజు. ఆంధ్రజ్యోతి ఇన్ చార్జ మురళి. టిడిపి నాయకులు ఫిరోజ్ . తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు జిల్లా జాబితా ఇదే...

గుంటూరు, ఫిబ్రవరి 19 ఆంధ్రప్రదేశ్‌లో మరికొన్ని వారాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోఅభ్యర్థుల ఎంపికపై పార్టీలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. గుంటూరుపార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలపై ప్రధాన పార్టీలు ప్రత్యేక శ్రద్ధపెట్టాయి. రాష్ట్ర రాజకీయాల్లో హేమాహేమీల వంటి వారు ఆయా నియోజక వర్గాల్లోఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ నుంచి ఉమ్మారెడ్డి వెంకటరమణ,నందిగం సురేశ్, అనిల్‌కుమార్ యాదవ్, విడదల రజని, మేకతోటి సుచరిత,కిలారి రోశయ్య, అంబటి రాంబాబు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి హేమాహేమీలు బరిలోకి దిగనున్నారు. టీడీపీ-జనసేన నుంచి ఉండవల్లి శ్రీదేవి,లావు శ్రీకృష్ణదేవరాయలు, తెనాలి శ్రవణ్‌కుమార్, నారా లోకేశ్, నాదెండ్లమనోహర్, ధూళిపాళ్ల నరేంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, పత్తిపాటి పుల్లారావుపోటీకి దిగే అవకాశం ఉంది.ఏయే పార్టీ ఏయే అభ్యర్థిని బరిలోకి దింపేఅవకాశాలు ఉన్నాయో చూద్దాం..

పార్లమెంట్ స్థానాలుగుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంఉమ్మారెడ్డి వెంకటరమణ, వైసీపీ అభ్యర్థిపెమ్మసాని చంద్రశేఖర్, ఎన్‌ఆర్‌ఐభాష్యం రామకృష్ణ, విద్యాసంస్థల అధినేతబాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంనందిగాం సురేశ్, సిట్టింగ్ ఎంపీఉండవల్లి శ్రీదేవి, తాడికొండ ఎమ్మెల్యేనరసారావుపేట పార్లమెంట్ నియోజకవర్గం అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ మంత్రిలావు శ్రీకృష్ణదేవరాయలు, సిట్టింగ్ ఎంపీఅసెంబ్లీ స్థానాలు1. గుంటూరు ఈస్ట్ నియోజకవర్గంనూర్ ఫాతిమావైసీపీ ఇన్‌చార్జినేరెళ్ల సురేశ్, జనసేననసీన్ అహ్మద్, టీడీపీ ఇన్‌చార్జిడేగల ప్రభాకర్, అర్బన్ టీడీపీ అధ్యక్షుడుపోటీలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి2. గుంటూరు వెస్ట్ నియోజకవర్గంవిడదల రజని, వైసీపీ అభ్యర్థిబోనబోయిన శ్రీనివాసయాదవ్, జనసేనకోవెలమూడి రవీంద్ర,టీడీపీ టికెట్ రేసులో ఉయ్యూరు శ్రీనివాస్, ఎన్నారై, మన్నవ మోహన కృష్ణ3. తాడికొండ నియోజకవర్గంమేకతోటి సుచరిత, వైసీపీ అభ్యర్థితెనాలి శ్రవణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే 4 మంగళగిరి నియోజకవర్గంగంజి చిరంజీవులు, వైసీపీ అభ్యర్థినారా లోకేశ్, టీడీపీ ప్రధాన కార్యదర్శి

5. తెనాలి నియోజకవర్గంఅన్నాబత్తుల శివకుమార్, ఎమ్మెల్యేనాదెండ్ల మనోహర్, జనసేనపొత్తుల్లో భాగంగా జనసేనకు కేటాయించే చాన్స్


6. పత్తిపాడు నియోజకవర్గంబాలసాని కిరణ్‌కుమార్, వైసీపీ అభ్యర్థిరామాంజనేయులు, రిటైర్డ్ ఐఏఎస్‌వైసీపీలో కొత్తగా మాజీ మంత్రి రావెల భార్య శాంతి పేరు పరిశీలన

7. పొన్నూరు నియోజకవర్గంకిలారి రోశయ్య, వైసీపీ ఎమ్మెల్యేధూళిపాళ్ల నరేంద్ర, మాజీ ఎమ్మెల్యే8. బాపట్ల నియోజకవర్గంకోనా రఘుపతి, సిట్టింగ్ ఎమ్మెల్యేనరేంద్ర వర్మ, టీడీపీ ఇన్‌చార్జి9. వేమూరు నియోజకవర్గంవరికూటి అశోక్‌బాబు, వైసీపీ ఇన్‌చార్జినక్కా ఆనందబాబు, టీడీపీ10. రేపల్లె నియోజకవర్గంఈవూరు గణేశ్, వైసీపీ అభ్యర్థిఅనగాని సత్యప్రసాద్, సిట్టింగ్ ఎమ్మెల్యే11. నరసారావుపేట నియోజకవర్గంగోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యేచదలవాడ అరవిందబాబు, టీడీపీ ఇన్‌చార్జినల్లపాటి రాము, టీడీపీ ఆశావహుడు12. సత్తెనపల్లి నియోజకవర్గంఅంబటి రాంబాబు, మంత్రికన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ అభ్యర్థిస్తబ్దుగా ఉన్న టీడీపీ నేతలు వైవీ ఆంజనేయులు, కోడెల శివరామ్13. పెదకూరపాడు నియోజకవర్గంనంబూరు శంకరరావు, వైసీపీకొమ్మాలపాటి శ్రీధర్, ఆలపాటి రాజా14. చిలకలూరిపేట నియోజకవర్గంమల్లెల రాజేశ్, వైసీపీ ఇన్‌చార్జిపత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రిగ్రావువార్‌తో వైసీపీలో కలవరం15. గురజాల నియోజకవర్గంకాసు మహేశ్‌రెడ్డి, వైసీపీ అభ్యర్థియరపతినేని శ్రీనివాస్, మాజీ మ్మెల్యేఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి రాజీనామాతో వైసీపీపై ఎఫెక్ట్16. మాచర్ల నియోజకవర్గపిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యేజూలకంటి బ్రహ్మారెడ్డి, టీడీపీ ఇన్‌చార్జ్17. వినుకొండ నియోజకవర్గంబ్రహ్మానాయుడు, ఎమ్మెల్యేజీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే

# విశాఖకు ఎప్పుడు నాన్ లోకలేనా....

విశాఖపట్టణం, ఫిబ్రవరి 19 ఏపీలో విశాఖ పార్లమెంట్ స్థానం కీలకం. కానీ స్థానికేతరులే అక్కడ ఎంపీగాఎన్నిక కావడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఎన్నికల్లో కూడా స్థానికేతరులేఅభ్యర్థులుగా ఉన్నారు. టిడిపి నుంచి బాలకృష్ణ చిన్నల్లుడు భరత్, వైసిపినుంచి బొత్స ఝాన్సీ లక్ష్మి పోటీ చేయడం దాదాపు ఖాయంగా తేలింది. ఒకవేళపొత్తులు భాగంగా బిజెపికి సీటు ఇచ్చినా.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుపురందేశ్వరి బరిలో దిగే అవకాశం ఉంది. అయితే ఆమె సైతం స్థానికేతురాలుకావడం విశేషం.ఇటీవల విశాఖలో కొన్ని సంఘాలు స్థానిక అంశం తెరపైకితెచ్చినా.. రాజకీయ పార్టీలు లైట్ తీసుకున్నాయి. స్థానికేతురులకేటిక్కెట్లు కట్టబెట్టాయి.విశాఖ ఎంపీగా బాట్టం శ్రీరామమూర్తి చివరి లోకల్ కాండేట్ గా నిలిచిపోయారు. అటు తరువాత స్థానికేతురులే ఎంపీలుగా పోటీచేయడం, ప్రాతినిధ్యం వహించడం ఆనవాయితీగా వస్తోంది. కళాబంధు టి.సుబ్బిరామిరెడ్డి, ఎంవివిఎస్ మూర్తి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి,పురందేశ్వరి, కంభంపాటి హరిబాబు, ప్రస్తుత సిట్టింగ్ ఎంపి ఎంవివిసత్యనారాయణ.. ఇలా అందరూ స్థానికేతరులే. వైసీపీ ఆవిర్భావం తర్వాత 2014ఎన్నికల్లో విశాఖ ఎంపీ అభ్యర్థిగా విజయమ్మ పోటీ చేసి ఓడిపోయారు.అయితేవిశాఖ ఎంపీగా ఎక్కువగా కమ్మ సామాజిక వర్గం వారి ప్రాతినిధ్యం వహించడంవిశేషం. ఎంవివిఎస్ మూర్తి, కంభంపాటి హరిబాబు, పురందేశ్వరి, సిట్టింగ్ఎంపీ సత్యనారాయణ.. వీరంతా కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారే. రెడ్డిసామాజిక వర్గానికి చెందిన నేదురు మల్లి జనార్దన్ రెడ్డి,సుబ్బిరామిరెడ్డిలు సైతం ఎంపీలుగా ఎన్నికయ్యారు. అయితే వైసిపి విజయనగరంజిల్లాకు చెందిన బొత్స ఝాన్సీ లక్ష్మి అనూహ్యంగా ఎంపిక చేసింది. ఆమెనుస్థానికురాలుగా ప్రమోట్ చేస్తోంది. అటు టిడిపి నుంచి వచ్చిన భరత్ నుమాత్రం స్థానికేతరుడుగా చిత్రీకరిస్తోంది. అయితే ఆమె విజయనగరం ఎంపీగా,జిల్లా పరిషత్ చైర్మన్ గా కూడా వ్యవహరించారు. అటువంటి ఆమె విశాఖకు లోకల్ఎలా అవుతారని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి.భరత్ గీతం విద్యాసంస్థలఅధినేత. మాజీ ఎంపీ ఎంవివి ఎస్ సత్యనారాయణ మనుమడు. ఈ కుటుంబం గత ఐదుదశాబ్దాలుగా విశాఖలోనే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంది. రాజమండ్రి నుంచివలస వచ్చింది. ఇక్కడే ఉంటూ వస్తున్న భరత్ ఎలా స్థానికేతరుడు అవుతాడనిటిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. కానీ వైసిపి ఒక వ్యూహాత్మకంగాముందుకు సాగుతోంది. ఇప్పటివరకు రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలకు అవకాశంఇచ్చారని.. ఈసారి మాత్రం కాపులకు ప్రాధాన్యం ఇచ్చి ఓట్లు వేయాలని ప్రజలనుకోరుతోంది. అయితే 2014లో సైతం వైఎస్ విజయమ్మ వైసీపీ అభ్యర్థిగా పోటీచేశారు. కడప నుంచి దిగుమతి చేసుకున్నారని.. విశాఖలో రాయలసీమ సంస్కృతిపెరుగుతుందని టిడిపి నేతలు ప్రచారం చేశారు. దీంతో విజయమ్మకు ఓటమితప్పలేదు. ఇప్పుడు బొత్స ఝాన్సీ లక్ష్మి విషయంలో కూడా అదే తరహా ప్రచారంసాగుతోంది. బొత్స హవా విశాఖలో పెరుగుతుందని సొంత పార్టీ శ్రేణులే ఆందోళనచెందుతున్నాయి. ఈ తరుణంలో ఝాన్సీ లక్ష్మి గెలుపు పై అనుమానాలు ఉన్నాయి.మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బిజెపిలోని ప్రో టిడిపి నేతలు



నెల్లూరు, ఫిబ్రవరి 19 తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలోకి ఎంట్రీ దాదాపు ఖరారు అయ్యింది. వచ్చేవారంఎన్డీఏలోకి టిడిపి చేరుతుందని ప్రచారం జరుగుతోంది. అటు తరువాత చంద్రబాబుఢిల్లీ పయనమవుతారని తెలుస్తోంది. పవన్ సైతం హస్తినబాట పడతారని సమాచారం. ఈనేపథ్యంలో టిడిపి ఎన్డీఏలోకి ఎంట్రీ లాంఛనమేనని తెలుస్తోంది. దీంతోబిజెపిలోని ప్రో టిడిపి నేతలు ఎవరికి వారుగా పావులు కదుపుతున్నారు.గతఎన్నికల్లో టిడిపి ఓటమి తరువాత నలుగురు రాజ్యసభ సభ్యులు బిజెపిలోకివెళ్లారు. చంద్రబాబు దగ్గరుండి వారిని బిజెపిలోకి పంపించారని ప్రచారంజరిగింది. ఇందులో చంద్రబాబుకు అత్యంత సన్నిహితులైన సీఎం రమేష్, సుజనాచౌదరి ఉన్నారు. బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు వ్యవహారం వెనుకప్రధానంగా ఉన్నది వీరిద్దరేనని తెలుస్తోంది.రెండు పార్టీల మధ్య చర్చలు,సీట్ల సర్దుబాటు విషయంలో సైతం వీరే కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం.ఒకవేళ తెలుగుదేశం పార్టీతో బిజెపి పొత్తు కుదరకపోతే బయటకు వచ్చేది కూడా ఈఇద్దరే. అయితే ఎన్డీఏలోకి టిడిపి ఎంట్రీ ఖాయం కావడంతో ఈ ఇద్దరు ఎంపీలుగాపోటీ చేసేందుకు పావులు కదపడం ప్రారంభించారు.2014 ఎన్నికల్లో ఈ ఇద్దరునేతలు టిడిపిలో కీలకంగా వ్యవహరించారు. స్వతహాగా పారిశ్రామికవేత్తలు అయినఈ ఇద్దరు టిడిపికి ఆర్థిక వనరులను సమకూర్చారు. రాష్ట్రస్థాయిలో సమన్వయబాధ్యతలు తీసుకున్నారు. ఆ ఎన్నికల్లో టిడిపి గెలుపు పొందడంతో చంద్రబాబుకుఅత్యంత సన్నిహితులుగా మారారు. క్యాబినెట్ మంత్రులకు మించి హోదావెలగబెట్టారు. కొద్ది రోజులకే రాజ్యసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అయితే గతఎన్నికల్లో బిజెపిని విభేదించిన టిడిపి.. ఘోర పరాజయం చవిచూసింది. దీంతో ఈఇద్దరు చంద్రబాబు రాజకీయ ప్రయోజనాలను కాపాడేందుకు బిజెపిలో చేరారు అన్నదిఒక ప్రచారం. అందుకు తగ్గట్టుగానే గత నాలుగున్నర సంవత్సరాలుగా వారివ్యవహార శైలి ఉంది. ఇప్పుడు బిజెపితో టిడిపి చేతులు కలవనుండడంతో వీరిఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి.పొత్తులో భాగంగా ఎక్కువ పార్లమెంట్ స్థానాలను బిజెపి కోరుకుంటుంది. అదే జరిగితే బిజెపి ఆశావహులుగా సీఎంరమేష్, సుజనా చౌదరి ఉండడం ఖాయం. వీరిద్దరి విషయంలో చంద్రబాబు సైతంఎటువంటి అడ్డు చెప్పరు. వారు బిజెపిలో ఉన్న టిడిపి ప్రయోజనాలేకోరుకుంటారని చంద్రబాబు కు తెలుసు. అందుకే వారిద్దరు సైతం తమకుశ్రేయస్కరమైన లోక్ సభ స్థానాలను ఎంపిక చేసే పనిలో పడ్డారు. పొత్తులోభాగంగా వారి ఆశించిన సీట్లు బిజెపికి ఇచ్చేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. ఈ నేపథ్యంలో సీఎం రమేష్ విజయవాడ కానీ, గుంటూరు నుంచికానీ పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అటు సీఎం రమేష్ సైతం ఏదోఒక నియోజకవర్గం నుంచి బరిలో దిగాలని చూస్తున్నారు. మొత్తానికైతేబీజేపీలోని బ్రో టిడిపి నేతల్లో మాత్రం పొత్తుల సందడి నెలకొంది. తమకుపదవులు తప్పకుండా వస్తాయని వారు ఆనందంతో ఉన్నారు. మరి ఏం జరుగుతుందోచూడాలి.

## తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

**పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి**

బద్వేలు,బద్వేల్ మున్సిపాలిటీ పెద్ద అగ్రహారం చిన్న అగ్రహారం గ్రామాలకు చెందిన దాదాపు రెండు వందల కుటుంబాలు ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి వారికి బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు బద్వేలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమంజరిగింది కార్యక్రమంలో బద్వేలు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పార్థసారథి కలసపాడు మండల మాజీ జడ్పీటిసి సభ్యుడు భూపాల్ రెడ్డి పార్టీ నాయకులు సింగ సాని విజయ్ కుమార్ ( బుజ్జి ) నాన బాల వెంకటేశ్వర్లు కాల్వపల్లి సర్పంచ్ శ్రీనివాసులు వెంకటేశ్వర్లు జనసేన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాల్వలోకి దూసుకెళ్లిన కారు

**ఏడుగురి ప్రాణాలు రక్షించిన పోలీసు కానిస్టేబుల్**

కోనసీమ,కోనసీమ - బెల్లంపూడి వద్ద ఒక కారు అదుపుతప్పి బైక్ను ఢీకొట్టి కాల్వలోకి దూసుకెళ్లింది. ఆదే సమయంలో అటుగా వెళ్తున్న కానిస్టేబుల్ శ్రీనివాస్ వెంటనే స్పందించి కాల్వలో దూకాడు. కారు డోర్లు తెరిచి, కారు లోపల వున్న వారిని బయటకు హుటాహుటిన తీసుకువచ్చాడు.

## జర్నలిస్ట్ పై దాడికి పాల్పడడం అమానుషం..



విభారె న్యూస్ ఫిబ్రవరి 19 నందవరం... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పిలవబడే జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం అమానుషమని,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొంపన్న గౌడ్,మండల సహాయ కార్యదర్శి విజేంద్ర, విలేకరులు విశ్వనాథ్ ,కాశిం,అన్నారు. సోమవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నందవరం లో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ముందు విలేకరిపై దాడికి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిలో భాగంగా సమాచార కవరేజ్ కోసం వెళ్లిన అనంతపురం జిల్లా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై మూకుమ్మడిగా దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. పాలకులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులపై దాడులను ప్రోత్సహించడం మంచి పరిణామం కాదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫోటో గ్రాఫర్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు ఉరుకుందు,సీపీఐ నాయకులు శాంతన్న, విజయ్ కుమార్,వెంకటేష్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి హేయమైన చర్య

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. - కే బాబురావు.**



విభారె న్యూస్ ఫిబ్రవరి 19 కర్నూలు (జిల్లా ప్రతినిధి అనంతపు రం జిల్లా రాప్తాడులో సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభ క్రేజీ కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రఫర్ కృష్ణపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేయడం హేయమైన చర్య అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు ఖండించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాట్లు, విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు ఎక్కడ రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు పెడితే వెళ్లి ఫోటోలు తీయడం, వార్తలు సేకరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. సీఎం జగన్ సభ ఫోటోలు తీసేందుకు వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణను వైసీపీ రౌడీలు చుట్టి ముట్టి విచక్షణారహితంగా కాళ్లతో తన్నడం.. పిడిగుద్దులు గుద్దడం చూస్తే చంపాలనే కుట్ర స్పష్టంగా కనిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మాట్లాడుతుండగా అదే సభలో ఫోటో గ్రాఫర్ పైన దాడులు చేసి గాయపరచడం దుర్మారగమైన చర్య అని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక... ప్రశ్నించే వారిపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని.. మనం ప్రజా స్వామ్యంలో ఉన్నామా రాచరిక పాలనలో ఉన్నామా..? అనే అనుమానం కలుగుతుందని బాబురావు అన్నారు.

## ఒకేషనల్ కోర్సు విద్యార్థులకు ప్రాక్టికల్స్...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 19 డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఒకేషనల్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) కోర్సు చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో కంప్యూటర్ నందు వర్డ్, విండోస్ ఎక్సెల్, టైపింగ్ నందు మంచి ప్రావీణ్యత సంపాదించుకుని ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించి, పై తరగతుల్లో జావా,సి, సి+, సి++లాంటి కోర్సులను అవలీలగా నేర్చుకుని, సాఫ్ట్వేర్లు రూపొందించగలరని తెలిపారు. ప్రాక్టికల్స్ అసెసర్ గా దీపక్ శర్మ, అనిల్ వ్యవహరించగా, ఒకేషనల్ ట్రైనర్ గా అల్లిపీరా, మహేష్ పాల్గొన్నారు.



# మీడియాపై దాడి అరాచక పాలనకు నిదర్శనం



**: టిడిపి-మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన "ధర్నా" కు మద్దతు తెలిపిన టిడిపి నేతలు..**

విభారె న్యూస్ ఫిబ్రవరి 19 ఎమ్మిగనూరు..అనంతపురం జిల్లా,రాప్తాడు లో సీఎం జగన్ పాల్గొన్న "సిద్ధం" సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై వైసిపి కార్యకర్తలు చేసిన దాడి ఆటవిక చర్య అని, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది అనడానికి ఈ దాడి నిదర్శనమని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని టిడిపి నేతలు తీవ్రంగా ఖండించారు.సోమవారం పాత్రికేయులు ఎమ్మిగనూరు మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన, ధర్నా కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు హాజరై మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులపై దాడి చేయడమంటే పాత్రికేయులకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు పై దాడి చేయడమేనన్నారు. రాష్ట్రంలో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణను విస్మరించి, అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఆరోపించారు. పాత్రికేయులను నువ్వు ఆంధ్రజ్యోతా అని మరీ ఆరా తీసి వైసిపి మూకలు భౌతికంగా దాడులు చేయడం సరికాదన్నారు. పత్రికలు ప్రజాస్వామ్యానికి పుత్రికలని పేర్కొన్నారు. పాత్రికేయులపై దాడి చేసిన వైసీపీ మూకలను గుర్తించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు.సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సాగనంపడానికి ప్రజలు "సిద్ధం"గా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, మాజీ ఏపీ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మంచి డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కురువ సాధికారిక కమిటీ సభ్యులు, అడ్వకేట్ కేటి మల్లికార్జున,మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు,టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని,ముస్లిం మైనార్టీ నాయకులు ఆఫ్గన్ వలి భాష,నందవరం మండలం టిడిపి నాయకులు నాగలదిన్నె సంగాల సత్యన్న, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు మేము సిద్ధం.. మీరు సిద్ధమా......??



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 19 అధికార వైసిపి పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై, వైసిపి నాయకులపై డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం అని ఫ్లెక్సీలు పెట్టి అశుద్ధం మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. గత టిడిపి హయాంలో అభివృద్ధి జరిగినదో? ప్రస్తుత తుగ్లక్ వైసిపి పాలనలో అభివృద్ధి జరిగినదో? విధ్వంసపు పాలన ఎవరిదో? బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎవరి పాలన స్వర్ణ యుగమో ? ఎవరి పాలన రాతి యుగమో ? ప్రజల మధ్య తేల్చేందుకు తానూ సిద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో రాష్ట్రంలో నిర్వహించిన అభివృద్ధిపై చర్చించేందుకు వైసిపి నాయకులకు దమ్ముందా ? అని ప్రశ్నించారు. ఓటమి భయంతో జగన్మోహన్ రెడ్డి 77 మంది ఎమ్మెల్యేలు, మంత్రులను ఒక నియోజకవర్గం నుండి మరో నియోజకవర్గానికి బదిలీ చేశారు. సాధారణంగా ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణం అని కానీ రాజకీయ చరిత్రలో రాజకీయ నాయకులకు బదిలీలు కల్పించిన ఘనత తుగ్లక్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కినదని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు ప్రజల సొమ్మును దోచుకున్న జగన్మోహన్ రెడ్డి సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డురంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ మూల చుసిన అభివృద్ధి కాదు. ఏ ఊరుకెల్లిన వైసిపి పార్టీ 5 ఏళ్ల పాలనలో అరాచకం విధ్వంసం తప్ప అభివృద్ధి ఆచూకే కనబడదని పేర్కొన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని సిద్ధం సభల ద్వారా నిర్వీర్యం చేస్తూ అబద్దపు మాటలు మాట్లాడుతూ, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు తప్ప వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసింది శూన్యం అని పేర్కొన్నారు. దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. అని వర్గాల వారిని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హత కూడా లేదని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ఆర్టీసీ బస్సులను, స్కూల్ బస్సులను లాక్కొని జనాన్ని బలవంతంగా జగన్ సభలకు తరలిస్తున్నారని, ఒక వేల జగన్ నిర్వహిస్తున్న సిద్ధం సభలు సక్సెస్ అయి ఉంటె వైసిపి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై దాడులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఈ దాడిని బట్టి చుస్తే వైసిపి పార్టీ రౌడీలు, గుండాలను పెంచి పోషించే పార్టీగా మరోసారి ప్రజలకు అర్థమైనదని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారి పేరు చెబితే కేరాఫ్ అడ్రస్ అభివృద్ధి సంక్షేమం అని, జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయి గొడ్డలి పోటు, అవినీతి, అరాచకాలు, ప్రభుత్వ టెర్రరిజం, రౌడీయిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా, అధిక ధరలు, పన్నులు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్, హింస రాజకీయాలు గుర్తుకు వస్తాయని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికలలో ఫ్యాన్ రెక్కలు విరిచి ఇంటికి పంపడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ కసితో సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

# అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలి..

**- కలెక్టర్ కు ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా కమిటీ లేఖ అందజేత..**






విభారె న్యూస్ ఫిబ్రవరి 19 కర్నూలు (జిల్లా ప్రతినిధి).అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలనే విషయం గురించి కర్నూలు జిల్లాలో సుమారు 500 మందికి పైగా అక్రిడేషన్ జర్నలిస్టులు ఉన్నారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల కు ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ముందుకు రావడం నిజంగా హర్షించదగ్గ విషయం. అందులో భాగంగానే జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు.దీంతో జిల్లాలో సుమారు 480 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే 6 స్టెప్స్ వాలిడేషన్ ద్వారా మెజార్టీ జర్నలిస్టులను అర్హులు గా గుర్తించారు. ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు. అయితే 92 మందిని వివిధ కారణాలతో అనర్హులుగా గుర్తించారు. ప్రధానంగా అనర్హులుగా గుర్తించబడిన వారు ఇటీవల జగనన్న కాలనీల్లో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా చాలా మంది సెంటు పట్టాలు తీసుకున్నారు. అలాగే 300 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ వాడుతున్నారని కూడా కొంత మందిని అనర్హుల జాబితాలో చేర్చారు. మరికొంత మందికి వారసత్వంగా వచ్చిన భూమి, ఇల్లు ఉంటే వారిని కూడా అనర్హుల జాబితాలో చేర్చారు. వివిధ కారణాలతో సుమారు 92 మంది జర్నలిస్టులను అనర్హుల జాబితాలో చేర్చారు. ఇందులో చాలా మంది నిరుపేదలు ఉన్నారు. చాలీ చాలని వేతనాలతో బతుకీడుస్తున్నారు. అందరితో పాటు ఇంటి స్థలం వస్తుంది అని ఆశించారు. అయితే అనర్హుల జాబితాలో చేర్చడం తో తీవ్ర నిరాశకు గురవుతున్నారు.జగనన్న కాలనీల్లో ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయడానికి చాలా మంది సిద్దంగా ఉన్నారు. కనుక వారి పట్టాలు వెనక్కు తీసుకొని ప్రభుత్వం జర్నలిస్టుల కు ఇచ్చే ప్రాంతంలోనే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారు. నిభందనల పేరుతో అనర్హులుగా గుర్తించకుండా అక్రిడేషన్ కలిగిన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం అందేలా చూడాలని కోరుతున్నాము.మా కోరికలు:1. జిల్లాలో అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టు కు ఇంటి స్థలం ఇవ్వాలి. 2. గత కొన్నేళ్లుగా మీడియా లో పని చేస్తూ ఈ సారి ప్రభుత్వ నిబంధనల కారణంగా చాలా మంది అక్రిడేషన్ కు దూరమయ్యారు. అలాంటి వారికి సీనియారిటీ ఆధారంగా ఇంటి స్థలం కేటాయించాలి. 3.ఇటీవల కొంత మంది కొత్తగా అక్రిడేషన్లు పొందారు. ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోలేదు. కనుక వారు కూడా ఇంటి స్థలం పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి.

## రూ.1 కోటి 25 లక్షలతో దేవస్థాన పునః నిర్మాణ అభివృద్ధి పనులకు శ్రీకారం..



విభారె న్యూస్ ఫిబ్రవరి 19 నందవరం (గురజాల)గురజాల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి భూమి పూజా కార్యక్రమంలో ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక పాల్గొన్నారు.19-02-2024 తేదీన నందవరం మండలం గురజాల గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్ నిర్మాణ పనులకు కోటి 25 లక్షలతో అభివృద్ధి పనులకు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టా రేణుక శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గుడి నూతన నిర్మాణం కోసం ఆలయ పూజారుల చేత శాస్త్రోక్తంగా వేదమంత్రాలు భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ భూమి పూజ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేసి ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏవో, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు,నందవరం కోఆప్షన్ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలుతదితరులు, పాల్గొన్నారు.

## నేడు జరిగే ధర్నాను జయప్రదం చేద్దాం..రా.. కదలి రా ...- ఏపీ జెఎసి పిలుపు...





విభారె న్యూస్ ఫిబ్రవరి 19 కర్నూలు జిల్లా ప్రతినిధి.. గత నాలుగు సంవత్సరాల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కావట్లా... ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా కనిపిస్తుంది... ప్రభుత్వం తీరు మారట్ల....డీఏ లు లేవు.. వాటి బకాయిలు లేవు.. పి ఆర్ సి బకాయిలు లేవు.. ఐ ఆర్. అమలు లేదు.. జిపిఎఫ్, ఏపీజీఎల్ఐ బిల్లుల మంజూరు లేవు.. సరెండర్ లీవుల బకాయిలు చెల్లింపులు లేవు.. సి.పి.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు లేదు.. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెయ్యడం లేదు.. ఇలాంటివి ఎన్నో సమస్యలు అలానే పడిఉన్నాయి. సమస్యలు పరిష్కారం కావట్లా...ఉద్యోగ సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపినప్పటికీ పరిష్కార దిశగా అమలులోకి రావట్ల సమస్యలు పరిష్కారం కావాలి.ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు న్యాయం జరగాలి.అందుకే ఈ ఉద్యమ కార్యాచరణఅందులో భాగంగా ఏపీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 20న జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం10 గం నుండి ర్యాలీ టు కలెక్టరేట్ గేట్ మధ్యాహ్నం 2 గం, ల వరకు ధర్నా.. ఆపోజిట్ కలెక్టరేట్ గేట్నిర్వహిం చబడుతుంది.ఈ పోరాటం.. మనకోసం.. మనందరికో సం.. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం.ఈ ధర్నా కార్యక్రమా లలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ పాల్గొని విజయవంతం చేయ వలసిన బాధ్యత మనందరిది. డిపార్ట్మెంట్లో ఉన్న లీడర్స్ వారి ఉద్యోగులను వెంట తీసుకొచ్చే బాధ్యత వహిం చాలిప్రతి ఉద్యోగికి, ఉపాధ్యా యునికి, పెన్షనర్లకు కూడా ఉద్యమ స్ఫూర్తి నింపాలి. 20వ తారీఖున ధర్నా కార్యక్రవ ాలలో పాల్గొనే విధంగా చూడాలి.ఉద్యోగుల ఐక్యతను చాటే విధంగా ధర్నా విజయవంతం చెయ్యాలి.

## దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఫిబ్రవరి 19 అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై జరిగిన దాడికి నిరసనగా డోన్ పట్టణంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ ఆవరణలోని సమైక్యాంధ్ర కట్ట వద్ద నుండి డీఎస్పీ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి కృష్ణ పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డీఎస్పీ వినతి పత్రం అందజేశారు ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా డోన్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి తో పాటుసిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య సిపిఐ మండల కార్యదర్శి పులి శేఖర్ బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రమేష్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య ఎస్టీ జిల్లా మోర్చ అధ్యక్షులు దేవేంద్ర డోన్ ఓ బి సి కార్యదర్శి ఉమాజీరావు సిపిఎం కార్యదర్శి కోయిలకొండ నాగరాజు కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి జనార్ధన్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు సుబ్బు యాదవ్ శేఖర్ యాదవ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు తెలుగు విజయ్ కుమార్ జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి జర్నలిస్టు సంఘాల నాయకులు మరియు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190